తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 362 పేజీలు - 6 గురువారం 21 నవంబర్ 2024

మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకుల ధర్నా

తొలిఅక్షరం/మహబూబాబాద్,నవంబర్20: గిరిజన, దళిత, పేద రైతులపై దాడికి నిరసగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన ధర్నాకు పోలీసులు అనుమతిని నిరాకరించారు. దీంతో వెంటనే రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మహబూబాబాద్ ఎస్పీ క్యాంపు కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు.మహబూబాబాద్‌లో గురువారం తలపెట్టాల్సిన ఈ రైతు మహా ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా హాజరు కావాల్సి ఉంది. దీంతో ఈ కార్యక్రమానికి అనుమతి కోసం రెండు రోజులుగా పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం స్పందించలేదు. దీంతో వెంటనే అనుమతి ఇవ్వాలని కోరుతూ మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

- రుణమాఫీపై చర్చ చేద్దామా
- నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం
- వేములవాడ రాజనన్ననూ మోసం చేసిన కెసిఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందిరి లెక్కలు తీస్తున్నాం...అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

తొలిఅక్షరం/వేములవాడ,నవంబర్20: ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా

వివరాలు 2లో

చుక్కా రామయ్యకు సిఎస్ జన్మదిన శుభాకాంక్షలు

తొలి అక్షరం/హైదాబాద్,నవంబర్20: ప్రముఖ విద్యావేత్త, పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా ఆయకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు నేరుగా అయయను కలసి శుభాకాంక్షలు తెలిపాఉ. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉదయం పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్యను ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు విద్యార్థులు తెలంగాణకుచెందిన ప్రముఖులు చుక్కాకు శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ పాలనలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాం

- కాంగ్రెస్ పాలనలో అనాథలుగా మారారు : మాజీ మంత్రి హరీశ్‌రావు

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు

- 26వ తేదీకి కోర్టు వాయిదా

HIGH COURT FOR THE STATE OF TELANGANA

తొలిఅక్షరం/హైదరాబాద్,నవంబర్ 20:

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

- హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
- హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

మహారాష్ట్రలో ప్రశాంతంగా ఎన్నికలు

తొలిఅక్షరం/ముంబై, నవంబర్ 20: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. అయితే, ప్రస్తుతం మహా ఎన్నికలకు పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఓటింగ్ ప్రారంభమై నాలుగు గంటలైనా 20 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. ఉదయం 11 గంటల వరకూ 18.14 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఇక్కడ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకూ 31.37 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు..?

- ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?
- నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

- జనవరి 22కి వాయిదా

తొలిఅక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 20: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం,

వివరాలు 2లో

మాగనూర్ ఫుడ్‌పాయిజన్ ఘటనపై సీఎం రేవంత్ ఆగ్రహం

తొలిఅక్షరం/హైదరాబాద్,20: ఘటనపై కలెక్టర్‌ను ఆరా తీసిన సీఎం రేవంత్‌బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం నిర్లక్ష్యంగాఉన్న అధికా రులను సస్పెండ్ చేయాలని ఆదేశం ఇలాంటి ఘటనలు పునరావృతమైన కఠిన చర్యలుంటాయన్న సీఎంసమగ్ర నివేదికఅందించాలని కలెక్టర్‌ను ఆదేశించిన సీఎం విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

బస్సును ఢీకొట్టిన ట్రాక్టర్.. ఐదుగురు విద్యార్థులకు గాయాలు

తొలిఅక్షరం/నాగర్‌కర్నూల్,నవంబర్ 20 : స్కూల్ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు 20 మంది విద్యార్థులతో స్కూల్‌కు వెళ్తుండగా.. ట్రాక్టర్ ఢీ కొట్టడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థిని కరిచిన పాము

- ఆస్పత్రికి తరలించిన ప్రిన్సిపాల్

తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 20 : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసీ ప్రాజెక్టు దగ్గర గల జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల వసతి గృహంలో ఉండే గణేష్ అనే విద్యార్థికి పాము కరిచింది. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతున్నాడు. కాగా, గురుకులాలను ప్రభుత్వం గాలికి వదిలేయడంతో విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందేమోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. మరికొంత మంది విద్యార్థులు గురుకులాలను వదిలి ఇంటి బాటపడుతున్నారు. సంవత్సర కాలంలోనే గురుకులాలను ఇరవేండ్ల వెనక్కి తీసుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విద్యార్థి సంఘాలు, మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం పర్యటన సందర్భంగా స్కూళ్ల మూసివేత

● డిసెంబర్ 14వ తేదీ రెండో శనివారం సెలవు తీసివేత

తొలిఅక్షరం/రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20: సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. ప్రయివేటు బడులకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు అధికారికంగా పిల్లల తల్లిదండ్రులకు మేసేజ్‌లు పంపారు. 20న సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. మా పాఠశాల వాహనాలను సభకు పంపిస్తున్నాం. ఈ కారణంగా విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తున్నాం. డిసెంబర్ 14న రెండో శనివారం రోజున సెలవు ఉండదని, ఆ రోజు పాఠశాలలు పని చేస్తాయని యాజమాన్యాలు పేర్కొన్నాయి. రాజన్న సిరిసిల్ల డీఈవో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వస్తే స్కూళ్ళు మూయడమేంటి..? అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ చేసే నిర్వాకానికి విద్యార్థులు బలవ్వాలా..? అంటూ కాంగ్రెస్ నియతృత్వ పాలన, వికృత చర్యలపై మండిపడుతున్నారు. అర్థం పర్థం లేని కాంగ్రెస్ చేష్టలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నిన్న హనుమకొండలో కాంగ్రెస్ సభ జరిగిన విషయం తెలిసిందే.హనుమకొండలోని ప్రయివేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గతంలో వరంగల్‌కు మోదీ, కేసీఆర్ వెళ్లినప్పుడు కూడా ఏ ఒక్క పాఠశాలకు కూడా సెలవు ప్రకటించలేదు. కానీ రేవంత్ మాత్రం తన సభలకు ప్రయివేటు స్కూళ్ల బస్సులను వాడుకోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. కుల గణన కోసం ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న రేవంత్ ప్రభుత్వంపై పలువురు నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే.

రసాయన పరిశ్రమలో ప్రమాదం

- ఒకరు మృతి.... పలువురికి కార్మికులకు గాయాలు

తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 20 :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈ ఉదయం రసాయన ప్రమాదం చోటుచేసుకుంది. బాయిలర్ శుభ్రం చేస్తుండగా రియాక్టర్‌లో రసాయన రియాక్షన్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు అనిల్ (40) మృతి చెందగా, గోపి (23), శ్రీనివాస్ (25), బలరామ్ (30) అనే ముగ్గురు ఇతర కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై యాజమాన్యంపై నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు వస్తున్నాయి, దీంతో కార్మికులు, కుటుంబ సభ్యులు కంపెనీ ముందు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా, యాజమాన్యం నుండి బాధితుల కుటుంబాలకు ఏవైనా సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాం

● కాంగ్రెస్ పాలనలో అనాథలుగా మారారు : మాజీ మంత్రి హరీశ్‌రావు

తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 20 : కేసీఆర్ హయాంలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను, ఇటు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యతో కూడిన భోజనాన్ని అందించామనాని తెలిపారు. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పోషకాహారాన్ని కూడా

అందించలేకపోతున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనం అందడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అధ్వాన్నంగా అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉడకని అన్నం, నీళ్ల చారు, నాణ్యత లేని పప్పును అందిస్తున్నారని తెలిపారు. వారానికి మూడుసార్లు ఇచ్చే గుడ్డు కూడా మాయమైందని గుర్తు చేశారు. విద్యార్థులకు గుడ్ల పంపిణీ ఏడాదిగా నిలిచిపోయిందని, బిల్లులు రాక నిర్వాహకులు అవస్థలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు 11 నెలలుగా జీతాల్లేవు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు అని చెప్పారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాగూ విద్యాశాఖను పట్టించుకోడు కాబట్టి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

● హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు

● హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 20 : హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి

నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు.హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, BHELలో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిపాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.

కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు..?

● ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?

● నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 20 : లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు? మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా? అని పీపీపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడికి గురైన అధికారుల గాయాలపై సరిగ్గా నివేదించలేదని.. తీవ్ర గాయాలపై రిపోర్టు ఇచ్చి.. చిన్న గాయాలైనట్లుగా రాశారని పేర్కొంది. నరేందర్‌రెడ్డి అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్‌రెడ్డి మాట్లాడారని పీపీ ధర్మాసనానికి తెలిపారు. ఈ దశలో పిటిషన్‌ను అనుమతిస్తే దర్యాప్తుపై ప్రభావంపై ప్రభావం చూపుతుందని.. రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేయాలని పీపీ కోర్టును కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో మొదట ఫార్మా సిటీ పెట్టాలని భావించిన ప్రభుత్వం ఆ తర్వాత.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయణ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారంటూ పలువురు రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయనను పోలీసులు హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తన రిమాండ్‌ని సవాల్ చేస్తూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.

ట్రక్కులకు నిప్పు పెట్టిన మవోయిస్టులు

తొలిఅక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 20 : జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము

తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన దాసరి కుమారస్వామి , కుమారుడు సందీప్ ౦ నికిత ల, నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు, సంగని సూరయ్య, మాజీ సర్పంచ్ లావుడ్య హరికిషన్, మాజీ సర్పంచ్ బాదావత్ రవి, కంటెం అమరేందర్, ఎర్ర సతీష్, బొమ్మెర యాలాద్రి, మాజీ మండల బారాస యూత్ అధ్యక్షులు జుట్టుకొండ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 20: దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హెూల్ లో కాంగ్రెస్ పార్టీ గున్నెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతురి అశోక్ రెడ్డి-ధనమ్మ కుమారుడు ప్రకాష్, దంతాలపల్లి గ్రామానికి చెందిన కొరిపల్లి మహేందర్ రెడ్డి-సంధ్య కుమార్తె అయిన సింధు ల వివాహ మహెూత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ ,దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న, సాదు లింగారెడ్డి, గురుపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,పొన్నోటి బాలాజీ, రాజశేఖర్, హరికృష్ణ, అనపర్తి వీరన్న,రవీందర్,బొల్లం వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయ సంస్థలను సందర్శించిన అధికారులు

తొలి అక్షరం/కేసముద్రం, నవంబర్ 20: బుధవారం రోజున మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్రీ ఆజాద్ చంద్రశేఖర్ మరియు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి శ్రీ కాలేరు యాదగిరి కేసముద్రం మండలంలోని పలు విద్యా సంస్థలను సందర్శించడం జరిగింది. కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాల, కల్వల లోని మోడల్ స్కూల్ మరియు ధన్నసరి లోని సెయింట్ జాన్స్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం జరిగిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే యొక్క మాక్ టెస్ట్ 1 మరియు 2 యొక్క ఫలితాలను పరిశీలించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సురేష్

తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్20: రాయపర్తిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన చోరీ నేపథ్యంలో మండల బ్యాంకు అధికారులు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల పనితీరు,రికార్డులు, స్ట్రాంగ్ రూము,పరిసరాల భద్రత తీరుపై పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విజయరాజు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ పిల్లల దినోత్సవ వేడుక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట
GOVERNMENT DEGREE COLLEGE (AUTONOMOUS)
NOT ME - BUT YOU
NATIONAL SERVICE SCHEME
GOVERNMENT DEGREE COLLEGE (AUTONOMOUS)
NARSAMPET - WARANGAL

తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్ 20:నర్సంపేట పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్)లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పిల్లల దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర పిల్లల హక్కుల కమిషన్ ఆదేశాను సారంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా,మల్లంనవీన్ అధ్యక్షతన అధ్యాపకులు,విద్యార్థు లు అందరు బాలల హక్కుల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు,ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ...మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు.అలాగే ఇంటర్నెట్ ను వ్యక్తిగత సామజిక వికాసానికి మాత్రమే వినియోగించాలని అశ్లీలతకు దూరంగా ఉండాలని తెలిపారు,పిల్లలపై లైంగిక వేధింపులు, వ్యక్తి గత భద్రత గురించి అప్రమతంగా ఉండాలని తెలియ జేశారు.మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరిం చడం జరిగింది.ఈ కార్య క్రమంలో కళాశాల ఆంటి డ్రగ్ సెల్ కో ఆర్డినేటర్.డా.ఎం.రాంబాబు,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్డా,డి.సంధ్య అధ్యాపకబృందండా .కేసత్యనారాయణ, డా.భద్రు,డా.ఎం. సోమయ్య,డా.బి.సత్యనారాయణ,ఎం.ఎం.కే.రహీముద్దీన్, డా.గాయత్రి, డా.పూర్ణచందర్,రజిత,మాదవి, గ్లోరీ,భార్గవి,రాకేష్, వీరన్న,రమేష్. జె.రాజీరు, లక్ష్మి,శ్రీనివాస్,నిజాము కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కేటిఆర్ మహాధర్నా ఏర్పాట్లను పరిశీలించిన నలుగురు నేతలు...

తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 20: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్న మహబూబాబాద్ మహాధర్నాను బిఆర్ఎస్ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లే కనిపిస్తోంది. బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నప్పుడు రాష్ట్రస్థాయిలో పేరున్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీయంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లాఅద్యక్షురాలు మాలోత్ కవిత, మహబూబాబాద్ మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నలుగురు కలిసి, తమ అనుచరులను వెంటబెట్టుకొని మహాధర్నా ఏర్పాట్లను పరిశీలించారు. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు మహాధర్నాకు తరలిరానున్నారు.

లగచర్ల గిరిజన బాధితులను తక్షణమే విడుదల చేయాలి

- సేవాలాల్ సేనా తొర్రూర్ మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీ ఏర్పాటుపై అన్యాయంగా అరెస్టు చేసిన గిరిజన రైతులను తక్షణమే విడుదల చేయాలని బుధవారం సేవాలాల్ సేనా తొర్రూర్ మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. తొర్రూర్ మండలంలోని దుబ్బ తండ గ్రామ శివారు భీముడు తండాలో నిర్మించే దుర్గామాత ఆలయ సమీపంలో ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం కంపెనీల పేరుతో గిరిజనా రైతులపై దాడులు చేస్తుందని, వారి భూములను లాక్కొని రోడ్డున పడేయాల చూస్తే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపనకు గిరిజన భూములే కనిపిస్తున్నాయా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు బడా బాబులు ఆక్రమించుకున్న భూముల పైన సర్వే చేసుకొని నిర్మించాలని డిమాండ్ చేశారు. లగచర్లలో నిర్మించే ఫార్మా కంపెనీతో గిరిజన రైతులు భూములు కోల్పోవడంతో పాటు దాని నుండి వచ్చే వ్యర్థాలతో తమ ప్రాణాలు పన్నంగా పెట్టాల్సి వస్తుందని గిరిజనరైతులు ఆందోళన చేస్తున్నారని, వారి న్యాయమైన సమస్యను పరిష్కరించకుండా అక్రమంగా అరెస్టు చేసి కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. లగచర్ల గిరిజన రైతులకు తెలంగాణలోని గిరిజన లోకమంతా అండగా ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం కోసం దళిత గిరిజనులకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అక్రమంగా అరెస్టైన గిరిజన రైతు సోదరులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో గిరిజనులంతా ఏకమై ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరుగనీయమని హెచ్చరించారు.

రైతులకు వరి కొయ్యలు కాలబెట్టడం వలన కలిగె నష్టాలపై అవగాహన

- మండల వ్యవసాయ అధికారి వాహిని

తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 20: బుధవారం రోజు మండల వ్యవసాయ అధికారి వాహిని రేపోణి, కుమ్మరికుంట్ల గ్రామలలో రైతులకు వరి కొయ్యలు కాలబెట్టడం వలన కలిగె నష్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఇలా వరి కొయ్యలను కాలపెట్టడం వలన సారవంతమైన నేల నిస్సారవంతంగా అవుతుంది. భూమిలో సహజ సిద్ధంగా ఉండే నత్రజని భాస్వరం వంటి విలువైన పోషకాలు నష్టపోతారు. అలాగే భూమిలో ఉండవలసిన ఆర్గానిక్ కార్బన్ శాతం కూడా పడిపోతుంది.దీనివలన భూమి రాను రాను వ్యవసాయానికి పనికి రాకుండా పోతుంది. ఇకనైనా రైతులు ఈ వరి కొయ్యలను కాల్చే పద్ధతిని మానేసి వాటిని భూమిలోనే కలియ దున్నాలని రైతులకు వివరించడం జరిగినది. రైతులు దీనిని భూమిలో దున్నేసి ఒక బస్తా సూపర్ వేయడం వలన భూమిలో మురిగిపోయి భూమికి మంచి ఎరువుగా తయారవుతుందని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్,రైతులు సాధు లింగారెడ్డి, మెంచు యాకన్నా, ఏళ్ళు వెంకన్న, దామోదర్ రెడ్డి మరియు ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

గిట్టుబాటు ధర, బోనస్ ప్రభుత్వం తప్పకుండా ఇస్తుంది

- కుల గణన సర్వేలో వివరాలను నిర్భయంగా ఇవ్వండి
- ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తారు
- ఐకెపి ధాన్యంసెంటర్లో రైతులను ఇబ్బందులు పెట్టకూడదు
- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్ 20: ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని వంతడపల,ముంగిమడుగు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని రైతులు పండించిన వరి దాన్యాన్ని తప్పకుండా కొంటుందని అనంతరం బోనస్ కూడా చెల్లిస్తుందన్నారు. ఇచ్చిన హామీలను దఫ దఫాలుగా ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కేసీఆర్ వెళ్లిపోయారని అయినా కూడా ధరలు పెంచకుండా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారని అన్నారు.దళారులను ఆశ్రయించొద్దని ఆయన రైతులకు సూచించారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్. ఆర్టీసీ బస్సు. మహిళలకు ప్రభుత్వం ఇస్తుందని ఇంకా ఎన్నో పథకాలు ఈ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్,విద్యుత్ శాఖ ఏఈ పాండు నాయక్,ఏపీఎం వీరయ్య,కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు జినుకల రమేష్,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మెరుగు సత్యనారాయణ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,రామన్నగూడెం,ముంగిమడుగు కాంగ్రెస్ నాయకులు ఎండి మహబూబ్ ఖాన్,రవి నాయక్, వంతడపల కాంగ్రెస్ నాయకులు అలువాల యాకన్న,వెంకన్న,రాములు, మధు,ఎలెందర్,లింగన్న,నాగేశ్వర్,అంజి,నరేష్,శ్రీను,వెలుగు సిబ్బంది సిసి బీముడు,మల్సూర్,మహిళా సంఘాల నేతలు శశిరేఖ,అలివేలు, ముంగిమడుగు మహిళా సమాఖ్య సభ్యులు శోభ తోపాటు రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు తోపాటుతదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత: తహశీల్దార్ నాగరాజు

తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్20: బాలల హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నర్సింహులపేట తహశీల్దార్ నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ షకీరా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ నాగరాజు హాజరయ్యారు.విద్యార్థులచే బాలలను ఎలాంటి హింసకు గురి చేయవద్దని,లైంగిక వేదింపులు నేరమని భావించి,ఇతరుల రక్షణకు తోడుగా ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు.ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్య,పాఠశాల ప్రిన్సిపల్ నర్సిరెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ షకీరా బేగం,అంగన్వాడీ టీచర్లు శ్రావణి,విమల,సుహాసిని తదితరులు ఉన్నారు.

ఉత్పత్తులు గణం సరైన ఆహారమే గగనంఈట్ రైట్ ఫుడ్ సర్వేలో వెల్లడి

- సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్

తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేద్రానికి చెందిన బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కు జాతీయ సదస్సులలో అభినందనలు .ఆహార ఉత్పత్తులలో మన దేశం గణనీయమైన పురోగతి సాధిస్తున్నప్పటికీ వివిధ వర్గాలకు కల్తీ లేని, ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం మాత్రం గగనం గానే ఉందని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఆధ్వర్యంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్ తో కలిసి అక్టోబర్ 14 నుండి ప్రభుత్వ గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో వివిధ ప్రాంతాల్లో 'ఈట్ రైట్ ఫుడ్' అనే అంశంపై నిర్వహించిన సర్వే రిపోర్టును జాతీయ వినియోగదారుల సదస్సులో సమర్పించి మాట్లాడారు. బుధవారం సర్వే రిపోర్ట్ లోని అంశాలను నెక్కొండలో స్థానిక పాత్రికేయులకు వెల్లడించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న వ్యవసాయ విధానాలతో ఆహార ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతున్నప్పటికి పేద, మధ్యతరగతి ప్రజలకు ఇప్పటికీ ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం లేదని అన్నారు.మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదన్నారు. ఈ రీజన్‌తో ఏడాదికి ఎంతమంది చనిపోతున్నారంటే..ఆహార రంగంలో దేశం పురోగమిస్తోందని,అయితే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదని పలు గణాంకాల ద్వారా తెలుస్తోందన్నారు.మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదని, ఈ కారణంతో ప్రజలు ప్రాణాంతక బ్యాగుల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలు,కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన అనంతరం ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపించిదని ,పేద దేశాలు మరింత పేద దేశాలుగా మారిపోయాయన్నారు. మొత్తం ప్రపంచ జనాభాలో 42శాతం మంది ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ,ఇక భారతదేశంలో అయితే 71శాతం మంది ప్రజలకు సరైన పోషకాహారం లభించడం లేదని తెలుస్తోందన్నారు. ఫలితంగా మధుమేహం, శ్వాసకోశ వ్యాధి, క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి ఆహార-ప్రమాద సంబంధిత వ్యాధులతో ఏటా 1.7 మిలియన్ల మంది మరణిస్తున్నారన్నారు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) 'స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్' నివేదిక ప్రకారం, ఆహారంలో పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఆరోగ్యకరంగా లేకపోవడంతో పాటు ప్రాసెస్ చేసిన మాంసం, ఎర్ర మాంసం, చక్కెర పానీయాలు అధికంగా ఉండటం వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.ఒక వ్యక్తి తక్కువ బరువు లేదా అధిక బరువు కలిగి ఉండటానికి ఆరోగ్యకరమైన ఆహారం లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణంగా మారుతోందని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈనివేదిక ప్రకారం, ఆహార వ్యవస్థలు, పద్ధతులు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు, పాల ఉత్పత్తి ధాన్యాల ఉత్పత్తిలో నీరు, నత్రజని, భాస్వరం ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయన్నారు.గత సంవత్సరం వినియోగదారుల ఆహార ధరల సూచిక 327% పెరుగుదలను నమోదు చేయగా, వినియోగదారుల ధరల ఇండెక్స్ 84% పెరిగిందని సి ఎస్ ఈ కి అనుబంధంగా ఉన్న పర్యావరణవేత్త రిచర్డ్ మోహపాత్ర ప్రకటించడం. రోజు రోజుకీ తినే ఆహారపదార్థాల పెరుగుదల భారీ నుంచి అతిభారీగా పెరుగుదల తీవ్రతను చాటుతోందన్నారు. మనం తినే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదన్నారు. దేశంలో పోషకాహార లోపం తీవ్ర స్థాయిలో ఉందని,దీని వలన మన దేశంలో దాదాపు మూడొంతుల మందికి సరైన పోషకారం లేదని ఫలితంగా ఆహార సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య క్రమేపి పెరుగుతుందన్నారు. ఏటా 17 లక్షల మంది మరణిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగబద్ధంగా వినియోగదారులకు సంక్రమించిన ఎనిమిది రకాల హక్కులలో సరైన ఆహారం పొందే హక్కు కూడా ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు, వినియోగదారుల సంఘాలు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఆహార కల్తీ నిరోదక చట్టంలో మరిన్ని సవరణలు రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా సీసీఐ జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణీలు శ్రవణ్ కుమార్ కు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

---

5 సన్న ధాన్యంనకు రూ. 500 బోనస్ పక్కా..!!

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్..
- ఆలేరు,శ్రీరామగిరి,మొదంతూర్తి,రావిరాల, ఎర్రబెల్లి గూడెం, మెచరాజుపల్లి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 20: రైతులు పండించిన వరి సన్న రకం ధాన్యంనకు 500 రూపాయల బోనస్ పక్కా గా ప్రభుత్వం చెల్లించడం జరుగు తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఆలేరు శ్రీరామగిరి,మదంతుర్తి రావిరాల, ఎర్రబెల్లి గూడెం సొసైటీ పరిధిలో మేచరాజుపల్లి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయా కేంద్రాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ,ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని రైతును రాజు చేయడమే రైతులకు అనేక సంక్షేమ పథకాలుప్రవేశపెట్టిందని,ప్రభుత్వం కొనుగోలు కేంద్రం లోనే రైతులు ధాన్యంను విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం దాన్నే ప్రజా ప్రభుత్వంఅన్నారు.మండల పరిధిలో 17 వరి ధాన్యం కేంద్రాలు ఉండగా 3 ఐకెపి ,14 పి ఎ సిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు.జిల్లాలో అధిక వరి ధాన్యం పండించే మండలం నెల్లికుదురుకేదక్కుతుందన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయల బోనస్,రెండు లక్షల రుణ మాఫీ ఏక కాలంలో ఇచ్చిన ఘనత దేశంలో తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దేశానికే అన్నం పెట్టే రైతన్నలు ఉన్నారు, కాబట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని,ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.**మార్కెట్‌లో దళారి వ్యవస్థకు తావులేదు: మండల వ్యవసాయ అధికారి యాశ్విన్...** ప్రభుత్వం కొనుగోలు చేసే వరి ధాన్యం కేంద్రాల్లో దళారి వ్యవస్థకు తావులేదని,అందుకే కొనుగోలు కేంద్రాలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని మండల వ్యవసాయాధికారి యాస్మిన్ అన్నారు. ఆలేరు శ్రీరామగిరి,మధనతూర్తి, రావిరాల, ఎర్రబెల్లి గూడెం సొసైటీ పరిధిలో మేచరాజుపల్లి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పారదర్శకంగా కొనుగోలు చెప్పట్టడం జరుగుతుందన్నారు.24 గంటలో ధాన్యం కొనుగోలు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం. జరుగుతుందన్నారు. నెల్లికుదురు పీఏ సిఎస్ అధ్యక్షులు గుండా వెంకన్న, దేవేందర్ రావు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బొజ్యా నాయక్ , సొసైటీ సిఇఓలు కత్తుల వెంకన్న.పులి శుభాష్, ధాన్యం కొనుగోలు ఇన్చార్జి గొల్లపెల్లి వెంకన్న, ఆరే సుధాకర్,ప్రకాష్ సుధాకర్, డైరెక్టర్లు ,భాస్కర్ నాయక్ ,తూళ్ల నరేందర్,డిసిసి ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి వైస్ చైర్మన్ జెల్ల వెంకటేశ్ ,మాజీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,స్థానిక నాయకులు రాచ వెంకట్ రెడ్డి, బత్తిని పార్థసారథి,బండపల్లి కృష్ణ, గంజి గోవర్ధన్ , ఆవుల వెంకన్న, దొనికని శ్రీనివాసు కత్తుల కృష్ణమూర్తి, పట్నం శెట్టి నాగరాజు, డైరెక్టర్ ,బెల్లి నర్సయ్య,మద్దెల సమ్మయ్య ,శ్రీను పెరుమాండ్ల మల్లేశం, మాదరి ప్రశాంత్ ,గొల్లపల్లి యాదగిరి,దాసరి ప్రకాష్ , గోరంట్ల రవి కత్తుల అశోక్ కత్తుల వెంకన్న ,గ్రామపార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు ,ఎంపిటిసిలు ,వార్డ్ నెంబర్లు ,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి: ఎస్ఐ సురేష్

తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్20: యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి కావాలని నర్సింహులపేట ఎస్ఐ సురేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఖాసీం హైదరాబాద్ బిర్యాని హబ్ ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ హాజరయ్యారు.హెూటల్ యజమానులు బుట్టూ,ఇర్ఫాన్ లను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలు ఎంచుకుని సన్మార్గంలో నాడవాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద మౌలానా సాబ్,ఎండి జహూ ర్,కాంగ్రెస్ నాయకులు ఎండి మహబూబ్ ఖాన్,ఎండి మున్వర్,బత్తుల రమేష్,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

గిరిజన బిడ్డకు అండగా నేడు మహబూబాబాద్‌కు కేటీఆర్ రాక

- మహబూబాబాద్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయండి
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్

తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 20: లగచర్ల గ్రామంలో అర్ధ రాత్రి గిరిజన లంబాడి బిడ్డలపై దమనకాండకు నిరసనగా గిరిజన బిడ్డకు అండగా నేడు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహబూబాద్ విచ్చేస్తున్నారని, మహబూబాబాద్ తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండి రమేష్ తొలి అక్షరం తో ఆయనతెలిపారు. కేటీఆర్ కార్యక్రమానికి మద్దతుగా నరసింహుల పేట మండల బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, రైతులు, కూలీలు, కార్మికులు, గ్రామ శాఖ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బిక్షకుంట్ల గ్రామంలో విఘ్నేశ్వర వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి

తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని దీక్షకుంట గ్రామం నందు విగ్నేశ్వర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది. రైతులందరు సన్న వడ్లకు ప్రభుత్వం అందించే బోనస్ వినియోగించు కోవాలని అందరు భవిష్యత్ లో ఎక్కువ సన్న వడ్లు పండించవలెనని కోరినారు. గ్రేడ్ Aకి ధర 2320 సాధారణ గ్రేడ్ కి ధర 2300 ప్రభుత్వం చెల్లిస్తుందని సన్నాలకు అదనపు బోనస్ 500 పొందాలని తెలిపినారు. సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , బక్కి అశోక్ , పెండ్యాల హరిప్రసాద్ ,అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు , ఏపీఎం శ్రీనివాస్ , ఏఈవో నవీన్ ,సి సి శారదా , గ్రామ సంఘం ఓబీ సి మరియు సభ్యులు వివో ఏ లు ఏకంత్రం, మధుకర్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు బల్ల ఐశ్వర్య ఎంపిక

తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తోపనపల్లి గ్రామానికి చెందిన బల్ల ఐశ్వర్య రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపిక రావడం జరిగింది ఎస్ జి ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాలబాలికల 68 వ, అండర్ 17వ గిరిజన భవనం ములుగు జిల్లాలో గిరిజన వరంగల్ జిల్లా నుండి అండర్ 17వ, విభాగంలో నెక్కొండ మండలం తోముపల్లి గ్రామం నుండి నెక్కొండ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ కు చెందిన బల్ల ఐశ్వర్య మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది పెద్ద పల్లి లో జరిగే రాష్ట్రస్థాయి కరెంట్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. కరాటే మాస్టర్ రాజును అభినందించిన నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ నెక్కొండ ప్రధానోఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు తండ్రి కన్నుమూత

తొలి అక్షరం /కురవి, నవంబర్20: కురవి మండలం ఎలకచెట్టు తండా గ్రామపంచాయతి పరిదిలోని రేగడి తండాలో ఉద్యమ నాయకులు గుగులోత్ రవి నాయక్ గారి తండ్రిగారు మాజీ ఎంపీపీ పద్మా రవి నాయక్ గారి మామగారు గూగులోత్ ఈర్యానాయక్ మరణించినారు ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యానాయక్ , దొడ్డా గోవర్ధన్ రెడ్డి, రమేష్ , గణేష్

గిట్టుబాటు ధర బోనస్ ప్రభుత్వం తప్పకుండా ఇస్తుంది

తొలి అక్షరం/చెన్నారావుపేట నవంబర్20: అమీనాబాద్ సహకార సంఘం పరిధి లో బోజర్వు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేసిన సంఘ అధ్యక్షులు మురహరి రవి బోజేర్వు రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ మురహరి రవి తెలిపారు. మొగిలి వెంకట్ రెడ్డి ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముసుగు ఐలయ్య గడ్డలస్వరూపా మల్లయ్య కుసుమ సతీష్ బండి మల్లయ్య,, మజ్జిగ రాంబాబు, సీఈవో పులి రమేష్ అశోక్ ప్రవీణ్ కుమార్ అన్న పోయిన సునీల్ రాదారపు బిక్షపతి రైతులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేసినందరికి ధన్యవాదాలు

• ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్.నాగరాజు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,నవంబర్20: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా (డీసీసీ భవన్)కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,ఎమ్మెల్సి బస్వారాజు సారయ్య,నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు,అధికార యంత్రంగానికి,మీడియా మిత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్న.నిన్న జరిగిన సభ ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్త రూపం దాల్చబోతుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.సభ ప్రారంభానికి కొద్ది నిమిషాల క్రితం కూడా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు ప్రకటించారు.గతంలో నగర మేయర్ ని ఏ ఒక్క నియోజవర్గానికి తిరగనివ్వకుండా 50 కోట్ల నిధులు ఉంటే 200 కోట్లకు శంకుస్థాపనలు చేసిన ఘనత గత నేతలది.మీరు చేసిన పాపానికి ఇప్పుడు అప్పులు మరియు వడ్డీలు కట్టడానికి ఇబ్బంది పడుతున్నాం,మీరు చేసిన ఘనత వలన మా హయాంలో టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్ లు రాలేని పాపాన పోయారు.ఏమి తెచ్చారని అడుగుతున్న మీకు నిన్నటి నిధుల జీఓ లను చదివే కనీస జ్ఞానం లేకపాయే.పల్ల నువ్వు చదువుకున్న జ్ఞానివో కదా నీకైనా అర్థమవడం లేదా.కళ్లున్న కబోదలు,చెవులున్న చాటవలు ఈ రోజు మాట్లాడుతుంటే నవ్వొస్తుంది.మీ జీవితకాలంలో కూడా తీసుకురాలేనన్ని నిధులను ఈ రోజు ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి అందించారు.నోటిఫికేషన్ లతో సరిపెడితే ఇబ్బందుల్లో ఉన్నాకూడా ఎటువంటి సమస్యలు రాకుండా పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించి ఘనత మాది.నాడు పార్లమెంట్ ఎన్నికల్లో హనుమకొండ చౌరస్తాలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారం మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ నిధులు,వరంగల్ నగరానికి అండర్ డ్రైనేజీ కోసం నిధులను కేటాయించారు.పొద్దున్నలేస్తే భూ కాబ్జాలతో నగరాన్ని భ్రష్టు పట్టించిన దొంగలు మీరు.ఫీజు రీయింబర్సుమెంట్స్ ఇవ్వలేదు,ఆరోగ్యశ్రీకి నిధులు మంజూరు చేయలేదు రెంటికి మా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.మీ కమిషన్ ల కోసం నాడు కాంట్రాక్టర్ లను ఒత్తిడి తీస్తే వాళ్ళు పనులను ఆపింది వాస్తవం కదా.వరంగల్ ప్రజలారా ఈ తెలంగాణ అభివృద్ధి ద్రోహులను తరిమికొట్టాలి,వీళ్ళలో పద్ధతి మార్చుకునే తత్వం లేదు.బిల్లరంగా పంపిణీ స్క్రిప్ట్ అందరూ బాగా చదివారు.బూతులతో రాజకీయం చేస్తుంటే మిమ్మల్ని మీ ఇళ్లలో అన్నం ఎలా పెడుతున్నారో అర్థం కావడం లేదు.సాక్షాత్తు భద్రకాళి అమ్మవారి సన్నిధి చెరువును శుద్ధి చేసి అభివృద్ధి చేయాలని మేము సంకల్పిస్తే నీటి విడుదలకు అడ్డు పడుతూ అభివృద్ధి వ్యతిరేక శక్తులుగా నిలిచారు.ఏమి చేయకుండా కాలయాపన చేయడం,సెంటిమెంట్తో పబ్బం గడపడం తప్ప మీరు చేసింది,చేసేది ఏమీ లేదు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు, విద్రోహులు ఎవరన్నా ఉన్నారంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు మాత్రమే.నిజమైన తెలంగాణ ద్రోహులు మీరు,ఉద్యమం పేరిట ఎంతో మంది విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న తెలంగాణ సంఘా విద్రోహక శక్తులు మీరు.మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క తెలంగాణ అమరుడికి ఇంటికి పోయి పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా.శవాల మీద రాజకీయాలు చేసి ఇప్పుడు ప్రజలను రెచ్చగొడుతున్నారు.ఎన్నికలు లేకున్నా కూడా నిన్న ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులను కేటాయించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వరంగల్ ప్రజలు జీవితంగా రుణపడి ఉంటాం.మీ వెకిలి మాటలకు పిచ్చి చేష్టలకు త్వరలోనే మంచి మెంటల్ దవాఖానలో వేయడం ఖాయం.మీ ఓటమి వలన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కెటిఆర్ కవిత హరిష్ ల ఉద్యోగాలు కోల్పోయారు తప్పా ఏమీ అనర్ధాలు జరగలేదు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కుచన రవళి,అనిల్ కుమార్ కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్ ,సయ్యద్ విజయ శ్రీ రాజాలి,మామిండ్ల రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అజీజ్,ఎంపీ ఆనంద్,జిల్లా నాయకులు కౌటిల్ రెడ్డి ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి నాయకులు స్రవంతి,క్రాంతి భరత్,రమేష్, వంశీ,బిలాల్, జ్ఞానేశ్వర్, రహీమున్నిసా బేగం మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

26న కేంద్ర విధానాలకు నిరసనలు: జేఏసీ

తొలి అక్షరం/గోదావరిఖని: నవంబర్ 20: దేశంలో కార్మిక ప్రజా వ్యతిరేక పాలన నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసిన ఐక్య కార్మిక సంఘాలు. కార్మికులు పోరాడి సాధించుకున్న 40 చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులను బానిసలుగా చేసెందుకు కుట్రలు పన్నిందని దేశ సంపదను కొల్లగొట్టి ఆదాని అంబానీలకు కట్టబెడుతుందని మోడీ నిరంకుశ పాలనకు నిరసనగా దేశవ్యాప్తంగా ఈనెల 15 నుండి 25 వరకు వివిధ రూపాలుగా నిరసనలు తెలుపుతున్నామని అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కడారి సునీల్ సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఐఎఫ్టియు నాయకులు ఐ కృష్ణ, కే విశ్వనాథ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో దేశవ్యాప్తంగా రైతులు కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కార్మిక సంక్షేమ నిధులను కేంద్ర ప్రభుత్వం గుళ్ళు గోపురాలకు మళ్లిస్తున్నారని, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈనెల 26న మండల జిల్లా, పట్టణ కేంద్రాలలో విధంగా నిరసనలు తెలుపుతామని, కార్మికులు రైతులు ప్రజలు సహకరించాలని నిరసనలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులుఈ నరేష్, గుమ్మడి వెంకన్న, గౌతమ్ గోవర్ధన్ సంయుక్త కిషన్ కార్మిక సంఘం తదితర నాయకులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ఏఐఎస్ఎఫ్ నిరసన...

• పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.... • బాలసాని లెనిన్, రేణుకుంట్ల ప్రీతం....

తొలి అక్షరం/పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని అయ్యప్ప టెంపుల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని తెలుగు తల్లి విగ్రహం దగ్గర నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని వారు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి విద్యార్థుల పోరాటం వారి తల్లిదండ్రుల సహకారం ఉందన్న విషయం సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో, రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చేయటం సిగ్గుచేటని, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారటం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశా ఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్దుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్, గొడిసెల ప్రణీత్, రాకేష్, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ని కలిసిన సింగరేణి డైరెక్టర్

తొలి అక్షరం/గోదావరిఖని: నవంబర్ 20: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ను పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) జి.వేంకటేశ్వర్ రెడ్డి, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా అర్ జీ రీజియన్ కు సంబందించి భూ సేకరణ, భూ అనుమతులు, సంబందించిన పలు విషయాల గురించి జిల్లా కలెక్టర్ తో చర్చించారు. అర్జీ 1,3 ఏరియాలలోని సింగరేణి విస్తరించి ఉన్న భూ అనుమతులకు సంబందించి పలు విషయాల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అత్యవసరంగా పూర్తి చేయవలసిన పనులు అర్జీ రీజియన్ కు సంబందించి బొగ్గు ఉత్పత్తికి అటంకం కలగకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1,3 జిఎంలు లలిత్ కుమార్, సుదాకర్ రావు, ఎస్టేట్ జిఎం(కార్పొరేట్) రాధా కృష్ణ ఎస్టేట్ డిజియం కుమారస్వామి, వివిధ ఏరియాల ఎస్టేట్ అధికారులు సురెష్, శ్రీనివాస్, శౌర్య, సాంబశివరావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఖనిలో ఘనంగా ముగిసిన స్కౌట్స్, గైడ్స్ శిక్షణా శిబిరం

తొలి అక్షరం/గోదావరిఖని: నవంబర్ 20: గోదావరిఖని లోని బెడెన్ పావెల్ పార్క్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న స్కౌట్స్ గైడ్స్ కలర్ పార్టీ శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. ముఖ్య అతిథిగా ఆర్టీ1 పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు హాజరై మాట్లాడుతూ, స్కౌట్స్ %డ% గైడ్స్ మంచి దేశభక్తి, క్రమశిక్షణతో, సేవభావంతో ఉంటారని వారికి అభినందనలు తెలియచేసారు. శిక్షకులు వెంకట స్వామి ఎఎల్టీగా వ్యవహరించగా, ఈ ట్రైనింగ్ కోర్స్ కు గోదావరిఖని, మందమర్రి, గోలేటి, ఇల్లందు, భూపాలపల్లి ఏరియాలకు చెందిన సింగరేణి హై స్కూల్ విద్యార్థులు స్కౌట్స్ %డ% గైడ్స్ శిక్షణ పొందారు. ఈ కార్యక్రమములో అధికారులు రవీందర్ రెడ్డి, బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, సీనియర్ రోవర్ స్కౌట్స్ గట్టుమల్లు, బుచ్చయ్య, రాజయ్య, కుమార్, కుమార్, , శ్రీనివాస్, కుమార్, స్వర్ణలత, లక్ష్మీ కుమారి, కల్పలత, రేణుక, మరియు స్కౌట్స్ %డ% గైడ్స్ , రోవర్స్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

తొలి అక్షరం/చెన్నూర్: చెన్నూర్ పట్టణంలోని చెన్నూర్ కాటన్ కంపెనీలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ,కలెక్టర్ దీపక్ కుమార్ ,పలువురు అధికారులు పాల్గొన్నారు.రైతులు సీసీఐ కేంద్రాల్లో పత్తి అమ్ముకోవాలని పిలుపునిచ్చి నారు.దాలారులకు తక్కువ ధరలకు పత్తిని అమ్మి రైతులు మోసపోవద్దని తెలిపిన వివేక్ వెంకటస్వామి ప్రభుత్వం ఎకరాకు కేవలం 12 క్వింటాల్లు మాత్రమే తీసుకుంటుందని దానిని 16 క్వింటాళ్ల చేయాలని రైతులు కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు.సీసీఐ వాళ్ళు చెన్నూర్ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సుమారుగా 7400 రూపాయల మద్దతు ధర కల్పిస్తున్నారుసీసీఐ ఇంకా ఎక్కువ పత్తి నీ కొనుగోలు చేయాలని కోరుతున్నాను.వారి కొనుగోలు కేంద్రాలను కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ను ఆదేశించారు.

రామగుండంలో బయటపడిన పురాతన హనుమాన్ విగ్రహం...

• భక్తితో కొలుస్తున్న యువకులు...

తొలి అక్షరం/రామగుండం : నవంబర్ 20: పెద్దపల్లి జిల్లా రామగుండం ఏరియా బి పవర్ హౌస్ సమీపంలో బుధవారంఅతి పురాతన కాలం నాటి హనుమాన్ ధనుర్ధారి ఆంజనేయ రాతి విగ్రహం పశువుల కాపరులుకి దర్శనమిచ్చింది. ఆ ప్రాంతంలోని యువత ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో అతి పురాతన కాలం నాటి హనుమాన్ దనుర్ధారి విగ్రహం లభించడం చర్చనియంసంగా మారింది. తండోప తండాలుగా హాజరై ఆంజనేయస్వామిని భక్తితో కొలుస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

తొలి అక్షరం/రామగిరి(పెద్దపల్లి): బుధవారం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చట్ల రాజ్ కుమార్ తల్లి చాట్ల యశోద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లె రామ్మూర్తి,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు,పొన్నం తిరుపతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్

తొలి అక్షరం/రామగిరి: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను సింగరేణి సంస్థ ప్రాజెక్ట్స్, ప్లానింగ్ అండ్ పర్సనల్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర రెడ్డి, కార్పోరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం సింగరేణి సంస్థ రామగుండం-1 మరియు 3 ఏరియాల ప్రాజెక్టుల విస్తరణ కోసం కావాల్సిన భూసేకరణకు సంబంధించిన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, అర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ , ఏరియాఎస్టేట్స్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలి

● జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు: టిఎస్‌జెయు

తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి,నవంబర్ 20: జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ లు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. జర్నలిస్టుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తప్పనిసరిగా రూపొందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

బిఆర్ఎస్ నాయకుల మాయ మాటలకు మోసపోవద్దు ప్రజలారా....!

● రైతులను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్‌కు క్లియరెన్స్‌లకు కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ● గత ప్రభుత్వం 9 సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది ● కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి దిశలో ప్రయాణిస్తుంది ● వరంగల్‌కు ఎయిర్ పోర్ట్ రావడం వల్ల చాలా పరిశ్రమలు వస్తాయి ● టెక్స్టైల్ పార్క్‌లో భూములు కోల్పోయిన వారికి 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం ● అంతర్జాతీయ ఎయిర్ పోర్టుగా మామునూర్ అడుగులు ● భూములు అప్పగించినందుకు రైతులకు కృతజ్ఞతలు ● గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే రేవూరి మాట ● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు ● చల్లా కన్స్ట్రక్షన్‌తో భారీ దోపిడీలు. 10 సంవత్సరాలైనా రోడ్లు పూర్తి చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

తొలి అక్షరం/సంగెం, నవంబర్ 20: రాజకీయ దురుద్దేశంతోనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని, వారు చెప్పే మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బుధవారం సంగెం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... వరంగల్ అభివృద్ధి కోసం అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించామని వివరించారు. వరంగల్ చుట్టూ 3 విడతల్లో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నామని, ఈ జిల్లాకు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5,213 కోట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టును అత్యంత త్వరలో పూర్తి చేయాలని నిర్ణయించామని ఆయన అన్నారు. ఇందుకోసం భూసేకరణ నిమిత్తం రూ. 205 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది అని ఆయన తెలిపారు.రైతులను ఒప్పించి మామునూర్ ఎయిర్ పోర్ట్ కు క్లియరెన్స్ లకు కృషి చేయడం జరిగిందన్నారు.మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన చేయడం జరిగినది.ఈ సందర్భంగా.. గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడామని అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే టెక్స్టైల్ పార్కును సందర్శించి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేశానన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నరు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి మాట్లాడిన తీరు ప్రజలను తప్పు దారి పట్టించేలా ఉందని, ఒక ప్రణాళిక ప్రకారం విమర్శలు చేస్తున్నారని అన్నారు.టెక్స్ టైల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తున్నామని, ఆరోగ్య కేంద్రలు మంజూరి చేయడమే కాకుండా, ప్రైమరీ స్కూల్ కూడా మంజూరైనదని తెలిపారు.టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు నిమిత్తం చేపట్టిన భూసేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు 863 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం పట్ల తన నిబద్ధతన మరోసారి చాటుకున్నదన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనులకు ఇది ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో సంక్షేమంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేయబోతున్నదని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్లు ను 43.51 కోట్లతో మంజూరు చేసామని, కూడా లే అవుట్స్ కి 2.17 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు.టెక్స్టైల్ పార్క్ ఆవరణలో వాటర్ లాగింగ్ అవుతుంది, అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే నాలా అభివృద్ధికి 160.92కోట్లు ఒకేసారి మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎయిర్ పోర్ట్ రావడం వల్ల పరిశ్రమలు వస్తాయని, దాని చుట్టుపక్కల గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయని, టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందని,గీసుగొండ, సంగెం మండలాలలోని పలు గ్రామాల నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు

తొలి అక్షరం/మంచిర్యాల,నవంబర్ 20: మంచిర్యాల జిల్లాలో సి సి సి అతిథి గృహంలో లో డిసెంబర్ 1వ హైదరాబాద్ ఫేరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ను మంచిర్యాల జిల్లా లోని మాల మహానాడు ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగి ఉన్నది మాలలే అని అని అన్నారు. మాలల ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం లక్షలాది మందితో ఈ యొక్క సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాలలు భారీగా స్పందించి స్వచ్ఛందంగా తరలివచ్చి వాళ్ళ సత్తాను చాటారని, అదే విధంగా డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన చలో హైదరాబాద్ లో స్వచ్ఛందంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా లక్షలాదిగా తరలివచ్చి ఈ యొక్క సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న చిట్యాల గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్

తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 20: జయశంకర్ భూపా లపల్లి జిల్లా రేగొండ మండలం బాగిర్తిపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిట్యాల గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ఆశీస్సులు ఈ గ్రామం పై గౌడ కులస్తుల పై ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బుర్ర మల్లేష్ గౌడ్. మాదారపు తిరుపతి పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించారు.. క్యూరింగ్ మరించారు....

తొలి అక్షరం/బయ్యారం,నవంబర్ 20: బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం రోడ్డు గత 2023 నవంబర్ నెలలో రోడ్డు విస్థరణలో బాగంగా ఈ మధ్య కాలంలో పనులు చేస్థున్న సదరు కాంట్రాక్టర్, రోడ్డు విస్తరణలో మోరీల నిర్మాణంలో ఇసుక వాడకుండానే డస్టుతో కొన్ని మోరీల నిర్మాణాలు పూర్తి చేసినా నీటితో క్యూరింగు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్థున్నారు.ప్రభుత్వ పనులు నాసి రకంగా ఉండటంతో రాజుల సొమ్ము రాళ్ల పాలేనా అన్నట్లు స్థానికులు,వాహన దారులు ముచ్చటించు కుంటున్నారు. దీనిపై ఆర్ అండ్ బి ఏఇ అనిల్ ను ఫోన్ లో వివరణ కోరగా వారు స్పందించలేదు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

తొలి అక్షరం/గంగాధర, నవంబర్ 20: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గుర్తు తెలియని వాహనం మోటారు సైకిల్ ను ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన కురిక్యాల రోడ్డు లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గంగాధర మండలం హిమ్మత్ నగర్ కి చెందిన పొత్తూరి సుధాకర్ తండ్రి మొండయ్య వయస్సు 27.వృత్తి ట్రాక్టర్ డ్రైవర్. మంగళవారం రోజున సాయంత్రం 4 గం. లకు తమ బంధువులు పండుగ చేయగా గంగాధర కు తన సొంత మోటార్ సైకిల్ పై వెళ్లి వస్తుండగా కురిక్యాల వద్ద గుర్తు తెలియని వాహనము ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న సుధాకర్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతిని తండ్రి మొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

10వ తరగతి ప్రత్యేకతరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్ రెడ్డి

తొలి అక్షరం/జగిత్యాల్, నవంబర్ 20: ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హై స్కూల్ లో జిల్లా విద్యాధికారి బి. జగన్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 (SA 1) ఫలితాలను విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను కష్టపడి చదవాలని వారన్నారు డిసెంబర్ నెల ఆఖరి వరకు సిలబస్ పూర్తి చేయాలని వారు కోరారు విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ పాఠశాలకు గైర్హాజరు కాకూడదని వారు అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు విద్యదేవి పాల్గొన్నారు.